Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

సోమవారం, జూలై 14, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## కల్తీ ఎరువులపై కఠిన చర్యలు: కేంద్రం



న్యూఢిల్లీ: నకిలీ, నాసిరకం ఎరువుల విక్రేతలపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ ముఖ్యమంత్రులను కోరారు. ఆదివారం ఆయన అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల ముఖ్యమంత్రులకు లేఖ రాశారు. దేశ ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం వెన్నెముకని, రైతుల ఆదాయంలో స్థిరత్వాన్ని నిర్ధారించడానికి, వారికి సరైన సమయంలో సరసమైన ధరలకు ప్రామాణికతతో నాణ్యమైన ఎరువులను అందించడం చాలా అవసరమని నొక్కి చెప్పారు.

# కోట కన్నుమూత

### తీవ్ర అనారోగ్యం..

### వృద్ధాప్య సమస్యలతో తెల్లవారుజామున తుదిశ్వాస

**750కి పైగా సినిమాల్లో నటించిన శ్రీనివాసరావు విలక్షణ నటుడిగా గుర్తింపు తొమ్మిదిసార్లు నంది పురస్కారాలతో గౌరవం 2015లో పద్మశ్రీతో సత్కరించిన భారత ప్రభుత్వం ప్రధాని మోదీ, సిఎం రేవంత్, మాజీ సిఎం కెసిఆర్ సహా ప్రముఖుల సంతాపం ఏపి సిఎం చంద్రబాబు, సినీరంగ ప్రముఖుల నివాళి పలువురి కంటతడి**



**తన తిరుగులేని నటనా పటిమతో, అద్భుతమైన హావభావాలతో దశాబ్దాల పాటు తెలుగు ప్రేక్షకులను అలరించిన కోట శ్రీనివాసరావు (83) ఇక లేరు. ఆదివారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో హైదరాబాద్ లోని ఫిలింనగర్‌లో ఉన్న తన ఇంట్లో ఆయన తుదిశ్వాస విడిచారు. గత కొంత కాలంగా తీవ్ర అనారోగ్య, వృద్ధాప్య సమస్యలతో ఇబ్బంది పడుతున్న ఆయన పరిస్థితి విషమించి మృతిచెందారు.**

నాలుగు దశాబ్దాల సినీ ప్రయాణంలో 750కు పైగా సినిమాల్లో ఎన్నో విలక్షణ పాత్రల్లో కోట శ్రీనివాస రావు నటించారు. విలనిజమైనా.. హాస్య పాత్రలైనా.. క్యారెక్టర్ పాత్ర అయినా.. ఆయన పాత్రలోకి ఒదిగిపోయేవారు. ఇక 1942 సంవత్సరం జులై 10న కృష్ణాజిల్లా కంకిపాడులో కోటా శ్రీనివాసరావు జన్మించారు. 1968 సంవత్సరంలో రుక్మిణిని వివాహం చేసుకున్న ఆయనకు ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు. కోట శ్రీనివాస రావు కుమారుడు కోట ప్రసాద్ 2010 జూన్ 21న రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. ఇక సినిమాల్లో రాక ముందు కోట శ్రీనివాసరావు స్టేట్ బ్యాంకులో ఉద్యోగం చేశారు. 1978లో ప్రాణం ఖరీదు మూవీతో సినీ రంగంలోకి అరంగ్రేటం చేశారు. తన సుదీర్ఘ సినీ ప్రయాణంలో ఆయన విలక్షణమైన పాత్రలను ఎన్నింటినో పోషించారు. తన నటనతో పాత్రలకు ప్రాణం పోసిన ఆయన తెలుగువారి హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు. 1999వ 2004 వరకు విజయవాడ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా వ్యవహరించిన ఆయన.. అనంతరం రాజకీయాలకు దూరంగా ఉండిపోయారు. సుదీర్ఘ సినీ జీవితంలో ఆయన నటించిన చివరి సినిమా సువర్ణ సుందరి. తెలుగుతో పాటు తమిళం, హిందీ, కన్నడ, మలయాళం సినిమాల్లోనూ

(మిగతా 2వ పేజీలో)



# జాగృతి X తీన్మార్

### ఎంఎల్‌సి తీన్మార్ మల్లన్న

### అభ్యంతరకర వ్యాఖ్యలపై భగ్గుమన్న జాగృతి కార్యకర్తలు

**'క్యూ' న్యూస్ ఆఫీస్‌పై దాడి, విధ్వంసం.. మల్లన్న పైనా దాడికి యత్నం**

**అడ్డుకున్న గన్‌మెన్, గాల్లోకి కాల్పులు ఇరువర్గాలకు**

**చెందిన పలువురికి గాయాలు మేడిపల్లిలో ఉద్రిక్తత**

**చిచ్చురేపిన బిసి రిజర్వేషన్ల అంశం**

ఎమ్మెల్సీ కవితపై తీన్మార్ మల్లన్న అలియాస్ చింతపండు నవీన్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా జాగృతి కార్యకర్తలు మేడిపల్లిలోని క్యూ న్యూస్ ఆఫీస్‌పై ఆదివారం దాడి చేశారు. ఉదయం 11.30 గంటలకు క్యూ న్యూస్ ఆఫీస్‌కు వచ్చిన 20మంది జాగృతి కార్యకర్తలు ఒక్కసారిగి లోపలికి దూసుకువచ్చి ఎమ్మెల్సీ నవీన్‌పై దాడి చేసేందుకు యత్నించారు. వెంటనే అప్రమత్తమైన గన్‌మెన్ గాల్లోకి ఐదు రౌండ్లు కాల్పులు జరపడంతో ఓ యువకుడికి గాయాలయ్యాయి. జాగృతి కార్యకర్తల దాడిలో క్యూ న్యూస్ సిబ్బందికి గాయాలయ్యాయి. పోలీసుల కథనం ప్రకారం%ొ% ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత చేస్తున్న బిసి ఉద్యమంపై మార్నింగ్ న్యూస్‌లో తీన్మార్ మల్లన్న తప్పుపడుతూ అనుచిత వ్యాఖ్యలు చేశారు. మహిళా నాయకురాలిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడాన్ని నిరసిస్తూ జాగృతి కార్యకర్తలు క్యూ న్యూస్ కార్యాలయానికి వచ్చి ఫర్నీచర్, సిబ్బందిపై దాడి చేశారు. ఈ సమయంలో తీన్మార్ మల్లన్న కార్యాలయంలో ఉండడంతో ఆయనపై దాడి చేసేందుకు ప్రయత్నించారు. జాగృతి సభ్యులు బయటకి వెళ్లకపోతే కాల్పులు జరుపుతామని మల్లన్న గన్‌మెన్ హెచ్చరించాడు. అయినా కూడా జాగృతి కార్యకర్తలు క్యూ న్యూస్ కార్యాలయం నుంచి బయటికి వెళ్లకుండా అక్కడే ఉండి దాడి చేసేందుకు యత్నించారు. దీంతో అప్రమత్తమైన గన్‌మెన్ గాల్లోకి 5 రౌండ్ల కాల్పులు జరిపాడు. గన్‌మెన్ కాల్పుల్లో జాగృతి కార్యకర్త సాయి అనే యువకుడి చేతికి గాయాలయ్యాయి. సాయిని రామ్ నగర్‌లోని ఓ ఆస్పత్రిలో చేర్పించి చికిత్స చేయిస్తున్నారు. చేతి నుంచి బుల్లె వెళ్లినట్లు వైద్యులు గుర్తించి చికిత్స చేస్తున్నారు. కాల్పుల జరగడంతో

(మిగతా 2వ పేజీలో)



## నేటి నుంచి రేషన్ కార్డుల పంపిణీ

తుంగతుర్తి బహిరంగ సభలో కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్న సిఎం రేవంత్

కొత్తగా 3,58,187 రేషన్ కార్డులు జారీ

ప్రభుత్వంపై నెలకు రూ.95.89 కోట్ల అదనపు భారం

## ఉజ్జయిని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్



## గాంధీ భవన్‌లో మంత్రి కొండా సురేఖ, ఉమ్మడి జిల్లా ఎంఎల్‌ఏల సమావేశం

### సమావేశంలో మంత్రి కొండా, ఎమ్మెల్యే కడియం



హైదరాబాద్ : 'కలిసి సాగుదాం-స్థానిక సంస్థల ఎన్నికల్లో విజ యం సాది ద్దాం..' అని వరంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నిర్ణయించారు. ఈ సమావేశంలో వైరి పక్షాలైన మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు కడి యం శ్రీహరి, నాయని రాజేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య ప్రభృతులు ఉన్నారు. ఆదివారం గాంధీ భవన్‌లో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జ్ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అధ్యక్షతన పార్టీ సంస్థాగత ఎన్నికలపై సమావేశం జరిగింది. ఈ సమావేశంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క, జిల్లా ఎమ్మెల్యేలు, ముఖ్యనాయకులు పాల్గొన్నారు. మంత్రి కొండా దంపతులు జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీపై వివాదస్పద వ్యాఖ్యలు చేయడం, తదనంతరం ఆ ఎమ్మెల్యేలు పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్‌కు ఫిర్యాదు చేయడం తెలిసిందే. అంతేకాకుండా ఈ మొత్తం వ్యవహారం ప్రస్తుతం పార్టీ క్రమశిక్షణ కమిటీ విచారణలో ఉంది. స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీని సమాయత్తం చేయడమే కాకుండా వెంటనే పార్టీ సంస్థాగత ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాల్సి ఉంది. ఈ మేరకు పార్టీ ఇన్‌ఛార్జ్ మం త్రి అడ్లూరి లక్ష్మణ్ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పరస్పరం ఆరోపణలు చేసుకున్న

(మిగతా 2వ పేజీలో)



## నిరసన తెలిపితే కాల్పులా?: కవిత

**తీన్మార్ మల్లన్నను ఎమ్మెల్సీ పదవి నుంచి డిస్మిస్ చేయాలి**

**మల్లన్న వ్యాఖ్యలు ఆయనవేనా? ప్రభుత్వం చేయించిందా?.. తనపై మల్లన్న అనుచిత వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ కవిత మండిపాటు**

**మల్లన్నపై మండలి చైర్మన్ గుత్తాతోపాటు పోలీసులకు ఫిర్యాదు**

**తాను మామూలు ఆడబిడ్డను కాదని.. అగ్గిరవ్వనని వ్యాఖ్య**

హైదరాబాద్ : ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు. మల్లన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డిని ఆదివారం కలిసిన కవిత.. మల్లన్న సభ్యత్వాన్ని రద్దుచేయాలని కోరారు. ఆయన వ్యాఖ్యలను ఎథిక్స్ కమిటీకి సిఫారసు చేయాలని విన్నవించారు. మల్లన్నపై డీజీపీ కార్యాలయంలో కూడా ఆమె

(మిగతా 2వ పేజీలో)

## మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం

**ప్రతి నియోజకవర్గంలో మైక్రో ఇండస్ట్రీస్**

**అంబేడ్కర్ ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును చేపడతాం**

**ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క**

**మంచిర్యాల జిల్లాలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**పాల్గొన్న శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, జూపల్లి**



లక్సెట్టిపేట: మహిళా సాధికారతకు ప్రజా ప్రభుత్వం కట్టుబ డి ఉందని, రాష్ట్రంలోని ప్రతీ నియోజక వర్గంలో మహిళల కోసం మైక్రో ఇండస్ట్రీస్ ఏర్పాటు చేసి, వారు వ్యాపారాలు చేసుకునేలా కార్యక్రమాలు చేపడతామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రకటించారు. ఆదివారం మంచిర్యాల జిల్లా లక్సెట్టిపేట, దండేపల్లి, హాజీపూర్ మండలాల్లో మంత్రులు శ్రీధర్‌బాబు, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారా వులతో కలసి భట్టి విక్రమార్క పర్యటించారు. లక్సెట్టిపేట లో నూతనంగా నిర్మించిన 50 పడకల సామాజిక ఆస్పత్రి, కళాశాల భవనాన్ని

(మిగతా 2వ పేజీలో)

వాయిస్ టుడే
సోమవారం,
జూలై 14, 2025

# కోట కన్నుమూత

ఆయన నటించారు. ఆయన సినీ జీవితంలో అహనా పెళ్లంట, ప్రతిఘటన, యముడికి మొగుడు, ఖైదీ నెం.786, శివ, బొబ్బిలిరాజా, యమలీల, సంతోషం, బొమ్మరిలు, అతడు, రేసుగుర్రం.. మరచిపోలేని చిత్రాలుగా నిలిచిపోయాయి.ఉత్తమ విలన్, ఉత్తమ క్యారెక్టర్ ఆర్టిస్టు, ఉత్తమ హాస్య నటుడు%ౌ% ఇలా మొత్తంగా 9 సార్లు ఆయన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నుంచి నంది పురస్కారాలు అందుకున్నారు. అంతేగాకుండా ఆయన సినిమా రంగానికి చేసిన సేవలకు గాను 2015లో భారత ప్రభుత్వం నుంచి పద్మశ్రీ అవార్డును సైతం అందుకున్నారు. ఫిల్మ్‌నగర్‌లోని నివాసంలో కోట శ్రీనివాసరావు పార్థివదేహానికి పలువురు సినీ, రాజకీయ ప్రముఖులు నివాళులు అర్పించారు. ఏపి సిఎం చంద్రబాబు నాయుడు, ఏపి డిప్యూటీ సిఎం పవన్‌కళ్యాణ్, దేశ మాజీ ఉప రాష్ట్రపతి ఎం.వెంకయ్యనాయుడు, హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాష్ట్ర సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, సినీ ప్రముఖులు చిరంజీవి, వెంకటేష్, రాజమౌళి, అల్లు అరవింద్, శేఖర్ కమ్ముల, బ్రహ్మానందం, బాబుమోహన్, తనికెళ్ల భరణి తదితరులు కోట శ్రీనివాసరావు మృతదేహానికి పూలతో నివాళులర్పించారు. ఇక సినీ ప్రముఖులు, అభిమానుల కన్నీటి వీడ్కోలు మధ్య కోట శ్రీనివాసరావు అంత్యక్రియలు ముగిశాయి. ఫిల్మ్‌నగర్‌లోని ఆయన నివాసం నుంచి మహాప్రస్థానం వరకు అంతిమ యాత్ర జరిగింది. అనంతరం కుటుంబ సభ్యుల సమక్షంలో మనవడు శ్రీనివాస్ అంతిమ సంస్కారాలు చేశారు.

# జాగృతి X తీన్మార్

క్యూ న్యూస్ కార్యాలయం రక్తసిక్తంగా మారింది. జాగృతి కార్యకర్తల దాడి, కాల్పుల నేపథ్యంలో మేడిపల్లిలోని క్యూ న్యూస్ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత పరిస్థితులు నెలకొన్నాయి. విషయం తెలుసుకున్న మల్కాజ్‌గిరి డిసిపి పద్మజా, ఎసిపి చక్రపాణి, మేడిపల్లి ఇన్స్‌స్పెక్టర్ సంఘటన స్థలానికి వచ్చి విచారణ చేశారు. క్లూస్ టీం వచ్చి ఆధారాలు సేకరించారు. తీన్మార్ మల్లన్న ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు.

**బిసి ఉద్యమాన్ని ఆపలేరు: ఎమ్మెల్సీ నవీన్**

క్యూ న్యూస్ ఆఫీస్ పై దాడి ఘటనపై ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న మీడియాతో మాట్లాడుతూ హత్యాయత్నాలతో బీసీ ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు. ఇలాంటి దాడులకు మల్లన్న భయపడుతాడు అనుకుంటే అది మీ భ్రమే అవుతుందని విమర్శించారు. విధుల్లో ఉన్న తన గన్‌మెన్ తుపాకీ లాక్కొని క్యూ న్యూస్ సిబ్బందిపై దాడి చేశారని తెలిపారు. కల్వకుంట్ల కవిత,ఆమె కుటుంబం తమపై హత్యాయత్నానికి పాల్పడిందని, ఇక ఊరుకోం.. మీరో,మేమో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని హెచ్చరించారు. కంచం%ౌ%-మంచం అనేది తెలంగాణలో ఊతపదం.. నేను చేసిన వ్యాఖ్యలకు ఇంకా కట్టుబడే ఉన్నానని స్పష్టం చేశారు. రౌడీల్లా తమపై దాడి చేయడమే కాకుండా మళ్లీ నామీదే కేసు పెట్టారని తెలిపారు.

# గాంధీ భవన్‌లో మంత్రి కొండా సురేఖ, ఉమ్మడి జిల్లా ఎంఎల్‌ఎల సమావేశం

మంతి కొండా సురేఖ, ఎమ్మెల్యేలు ఒకే దగ్గర కూర్చొవడం ఆసక్తి రేకిత్తించింది. అయితే పార్టీ సంస్థాగత నిర్మాణంపైనే చర్చించడం, అందరూ కలిసి ముం దుకు సాగాలని మంత్రి లక్ష్మణ్ వారికి సూచించగా, వారంతా సానుకూలంగా స్పందించారు. ఇదిలాఉండ గా సమావేశానంతరం మంత్రి కొండా సురేఖ తనను కలిసిన విలేఖరులతోఈ సమావేశం పూర్తిగా పార్టీ నిర్మాణానికి సంబంధించిందేనని చెప్పారు. పార్టీలో పరస్పర ఆరోపణలు చేసుకున్నప్పటికీ, ఆ సంగతి క్రమశిక్షణా కమిటీ పరిశీలనలో ఉందన్నారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరి మన తెలంగాణ ప్రతినిధితో మాట్లాడుతూ తాను మొదటి నుంచి ఎవరి జోలికి వెళ్ళనని చెప్పారు. అనవసరంగా ఎవరైనా తనపై బురదచల్లే ప్రయత్నం చేస్తే సహించనని అన్నారు. ఈ సమావేశంలో పార్టీ పటిష్టత, సంస్థాగత నిర్మాణంపై చర్చించామని, ఇతర విషయాలేవీ చర్చకు రాలేదన్నారు.

# నిరసన తెలిపితే కాల్పులా?: కవిత

ఫిర్యాదు చేశారు. ఆయా చోట్ల కవిత మీడియాతో మాట్లాడారు. మల్లన్న తనపై చేసిన వ్యాఖ్యలకు కోపం వచ్చి కొందరు నిరసన వ్యక్తం చేశారని, అంతమాత్రానికే ల్పులు జరిపి చంపేస్తారా? అని ప్రశ్నించారు. సీఎం రేవంత్‌రెడ్డి స్పందించి వెంటనే మల్లన్నపై చర్యలు తీసుకోవాలని, లేదంటే ఆయనతో అలా మాట్లాడించింది ప్రభుత్వమే అని భావించాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. కాల్పులపై దర్యాప్తు చేయాలని డీజీపీని కోరినట్లు చెప్పారు. తాను మామూలు ఆడబిడ్డను కాదు.. అగ్గిరవ్వను అని వ్యాఖ్యానించారు. మల్లన్న వ్యాఖ్యలపై ఇప్పటివరకు ప్రభుత్వం స్పందించకపోవడం ఏంటని ప్రశ్నించారు. గత రెండేళ్లుగా బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్ల కోసం పోరాడుతున్నట్లు చెప్పారు. తన పోరాటం ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం దిగి వచ్చిందని కవిత అన్నారు. తనను అగౌరవ పరిచిన తీన్మార్ మల్లన్నపై బీఎన్‌ఎస్ 74,79 సెక్షన్ల కింద కేసు నమోదు చేయాలని అదనపు ఐజీ రమణకుమార్‌కు వినతి పత్రం అందజేసినట్లు చెప్పారు. మల్లన్న బీసీ బిడ్డ కాబట్టి ఏది పడితే అది మాట్లాడతానంటే చెల్లదని స్పష్టంచేశారు.

**కవిత ఇంటి వద్ద భారీ బందోబస్తు**

తీన్మార్ మల్లన్న క్యూన్యూస్ కార్యాలయంపై తెలంగాణ జాగృతి కార్యకర్తలు దాడి చేసిన నేపథ్యంలో బంజారాహిల్స్ రోడ్డు నంబర్%-%14లోని కల్వకుంట్ల కవిత ఇంటి వద్ద పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటుచేశారు. ఆమె ఇంటికి వెళ్లే మార్గాల్లో వెళ్లే ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. సుమారు 50 మంది పోలీసులతో నాలుగు చోట్ల పికెటింగ్‌లు ఏర్పాటుచేసి భద్రతను కట్టుదిట్టం చేశారు.

# నేటి నుంచి రేషన్ కార్డుల పంపిణీ




హైదరాబాద్: పేదలకు ఆహార భద్రత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. అర్హులైన పేదలందరికీ తెల్ల రేషన్ కార్డులను నిరంతరం అం దించే ప్రక్రియ ద్వారా ఎప్పటికప్పుడు కొత్త రేషన్ కార్డుల మం జూరుకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోంది. ఇందులో భాగంగా సోమవారం సూర్యాపేట జిల్లా తుంగతుర్తిలో జరిగే బహిరంగ సభలో శ్రీకారం చుట్టనున్నారు. పౌర సరఫరాల మంత్రి ఉత్త మ్ కుమార్‌రెడ్డి సమక్షంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 3,58,187 కొత్త రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. దీంతో అదనంగా 15,53,074 మంది లబ్ధిదారులకు ప్రయోజనం చేకూరనున్నది. మొదటి దశలో సిఎం రేవంత్ రెడ్డి 2,03,156 కొత్త కార్డులు మంజూరు కార్యక్రమాన్ని నారాయణపేట జిల్లాలో ప్రారంభించిన విషయం తెలిసిందే. తుంగతుర్తి సభలో కొత్త రేషన్ కార్డుల జారీతో రాష్ట్రంలో మొత్తం రేషన్ కార్డుల సంఖ్య 89,95,282 నుంచి 95,56,625 కు చేరుకుంటుంది. లబ్ధిదారుల సంఖ్య 2,81,47,565 మంది నుంచి 3,09,30,911 మంది వరకు పెరుగుతుంది

# మహిళా సాధికారతకు కట్టుబడి ఉన్నాం

ప్రారంభించారు. దండేపల్లి మండలం రెబ్బెనపల్లిలో ఇందిరా మహిళా శక్తి సౌర విద్యుత్ ప్రాజెక్టుకు శంకుస్థాపన చేశారు. హాజీపూర్ మండలం వేంపల్లిలో ఇండస్ట్రియల్ పార్కు, ఐటీ పార్కుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాల్లో భట్టి విక్రమార్క మాట్లాడుతూ జనాభాలో సగభాగమైన మహిళలకు గత కాంగ్రెస్ ప్రభుత్వాలు వడ్డీ లేని రుణాలు అందించగా, బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని నిర్లక్ష్యం చేసిందని విమర్శించారు. తిరిగి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే వడ్డీ లేని రుణాల పథకాన్ని పునరుద్ధరించినట్లు తెలిపారు. 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తామని ప్రకటించినప్పుడు కొందరు అవహేళన చేశారు. కానీ మొదటి సంవత్సరంలోనే రూ.21,600 కోట్ల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. మహిళా సంఘాలకు సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్రాజెక్టులు కేటాయించి, ఆర్థిక స్వావలంబనకు మార్గం సుగమం చేస్తున్నాం. మహిళా సంఘాలకు రుణ సౌకర్యం కల్పించి, బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి అద్దెకు ఇప్పిస్తున్నాం. క్యాంటీన్లు, పెట్రోల్ బంకులు, ఇతర వ్యాపారాల కోసం మహిళా సంఘాలకు స్థలాలు కేటాయించాం'అని భట్టి చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల పథకంలో 4.50 లక్షల ఇళ్ల నిర్మాణాన్ని రూ.22,500 కోట్లతో మొదలుపెట్టామని భట్టి విక్రమార్క తెలిపారు. సంక్షేమ పథకాల కోసం రూ.55 వేల కోట్లు ఖర్చు చేస్తున్నామని పేర్కొన్నారు. గతంలో అటవీ అధికారులతో ఇబ్బందులు ఎదుర్కొన్న గిరిజనుల కోసం ఇందిరా సౌర గిరిజన వికాసం పథకం ప్రవేశపెట్టినట్లు డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ పథకం కింద ఉచిత సోలార్ పంప్‌సెట్లు, స్ప్రింక్లర్లు, డ్రిప్ ఇరిగేషన్, అవకాడో, వెదురు మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తామని చెప్పారు. బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాణహిత%-%చేవెళ్ల ప్రాజెక్టును తిరిగి చేపడతామని డిప్యూటీ సీఎం ప్రకటించారు. ఎన్నికల సమయంలో చేసిన వాగ్దానాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతున్నామ న్నారు. ఆదిలాబాద్, మంచిర్యాల జిల్లాల అభివృద్ధిపై సీఎం రేవంత్‌రెడ్డితో పాటు మంత్రివర్గం దృష్టి సారించిందని తెలిపారు.



**మంచిర్యాలలో ఐటీ, ఇండస్ట్రియల్ పార్కు**

మంచిర్యాలలో 212 ఎకరాల్లో దత్తసాయి ఇండస్ట్రియల్, ఐటీ, ఆటోనగర్ పార్కు ఏర్పాటుకు ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు శంకుస్థాపన చేశారు. మొత్తం 300 ఎకరాల్లో ఈ పార్కును నిర్మించనున్నట్లు తెలిపారు. మొదటి విడతగా రూ.30 కోట్లు కేటాయించామని, ఈ ప్రాజె క్టు ద్వారా 2 వేల మందికి ఉపాధి లభిస్తుందని చెప్పారు.



## ఉజ్జయిని అమ్మవారికి పట్టువస్త్రాలు సమర్పించిన సిఎం రేవంత్

ఉజ్జయిని అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలు సంతోషంగా జీవించాలని కోరుకున్నట్టు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఆదివారం సికింద్రాబాద్‌లోని ఉజ్జయిని మహంకాళి అమ్మవారిని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఉదయం 11 గంటల ప్రాంతంలో దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్టం తరపున పట్టువస్త్రాలను సమర్పించారు. ఆలయ అర్చకులు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించి ఘనంగా సత్కరించారు. ముఖ్యమంత్రి వెంట మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కొండా సురేఖ, దానం నాగేందర్, ఎంపి అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు. ముఖ్యమంత్రి రాకతో భక్తులను కాసేపు నిలుపుచేశారు. భక్తులకు అభివాదం చేసుకుంటూ అమ్మవారిని దర్శించుకొని వెళ్లిపోయిన తరువాత తిరిగి భక్తులు యదావిధిగా అమ్మవారిని దర్శించుకున్నారు.



## తిరుపతి - చర్లపల్లి మధ్య ప్రత్యేక రైళ్లు

తిరుపతి అన్నమయ్య సర్కిల్: ఆగస్టులో ప్రత్యేక రైళ్లు నడపనున్నట్టు దక్షిణమధ్య రైల్వే తెలిపింది. ప్రతి సోమ, శనివారాల్లో తిరుపతి నుంచి చర్లపల్లికి (07018), ప్రతి శుక్ర, శని వారాల్లో చర్లపల్లి నుంచి తిరుపతికి (07017) రైళ్లు అందుబాటులో ఉంటాయి. ఈ రైళ్లు మల్కాజిగిరి, కాచిగూడ, ఉందానగర్, షాద్‌న గర్, జడ్చర్ల, మహబూబ్ నగర్, వనపర్తి రోడ్, గద్వాల్, కర్నూలు సిటీ, డోన్, గుత్తి, తాడి పత్రి, ఎర్రగుంట, కడప, ఒంటిమిట్ట, రాజంపే ట, రేణిగుంట స్టేషన్లలో ఆగుతాయి. ప్రతి బుధవారం చర్లపల్లి నుంచి తిరుపతికి రైలు (07251), ప్రతి గురువారం తిరుపతి నుంచి చర్లపల్లికి రైలు (07252) రైళ్లు నడువను న్నాయి. ఈ ప్రత్యేక రైళ్లు జనగాం, కాజీపేట, వరంగల్, నెక్కొండ, మహబూబాబాద్, ఖమ్మం, విజయవాడ, తెనాలి, చీరాల, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, వెంకటగిరి, శ్రీకాళహస్తి, రేణిగుంట స్టేషన్ల మీదుగా రాకపోకలు సాగిస్తాయి.

# సాగర్ రెండో జోన్‌కు నీటి విడుదల నేడు

**యూటీ నిర్మాణ పనులను పరిశీలిస్తున్న మంత్రి పొంగులేటి, కలెక్టర్ అనుదీప్**

**హాజరుకానున్న ఉప ముఖ్యమంత్రి భట్టి**

**పాలేరు వద్ద పనులు పరిశీలించిన మంత్రి పొంగులేటి**

కూసుమంచి: పాలేరు రిజర్వాయర్ నుంచి జిల్లాలోని సాగర్ ఆయకట్టు(రెండో జోన్‌కు) సోమవారం సాగునీటిని విడుదల చేస్తామని రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. పాలేరు వద్ద ఎడమ కాల్వకు చేపట్టిన యూటీ నిర్మాణ పనులను కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి మంత్రి ఆదివారం రాత్రి పరిశీలించారు. సోమవారం ఉదయమే 1,300 క్యూసెక్కుల నీటి విడుదలకు ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ డీఈఈ మాధవిని ఆదేశించారు. కార్యక్రమానికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు హాజరవుతానని, ఈ మేరకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. గత సెప్టెంబర్‌లో వచ్చిన భారీ వర్షాలకు పాలేరు వద్ద ఎడమ కాల్వ యూటీ కొట్టుకుపోయిందని, ఈ ప్రాంతాన్ని అప్పట్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పరిశీలించారని గుర్తు చేశారు. సీఎం సూచనలు, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సహకారంతో.. రూ.14.20 కోట్లతో శాశ్వత ప్రాతిపదికన యూటీ, కాలువ మరమ్మతులు చేపట్టామని వివరించారు. ఈ ఏడాది కృష్ణా బేసిన్‌లో వర్షాలు సమృద్ధిగా కురవడంతో.. అనుకున్న సమయానికంటే ముందే రైతులకు సాగునీరు సరఫరా చేస్తున్నామని చెప్పారు. ఆయన వెంట రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తదితరులు ఉన్నారు.






## సీపీఐ రాష్ట్ర మహాసభల లోగో ఆవిష్కరణ

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర 4వ మహాసభల లోగోను సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్ రెడ్డి ఆవిష్కరించారు. మహాసభల ఆహ్వాన సంఘ సమావేశం హిమాయత్‌నగర్‌లోని రాజ్ బహదూర్ హాల్‌లో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పార్టీ రాష్ట్ర మహాసభల సందర్భంగా సీపీఐ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి పార్టీ లక్ష్యాలను వివరిస్తూ, చందాలను సేకరించాలన్నారు. సమావేశంలో సీపీఐ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్ రెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈటీ నర్సింహ, కలవేణి శంకర్, శ్రామిక మహిళా ఫోరం జాతీయ నాయకురాలు ప్రేమ్ పావని, రాష్ట్ర మహాసభల ఆహ్వాన సంఘ అధ్యక్షుడు ఎండీ యూసుఫ్, ప్రధాన కార్యదర్శి ఈ. ఉమామహేశ్ తదితరులు పాల్గొన్నారు.

## టాప్ - 8 గోల్కొండ కోట

దేశంలో ఇప్పటికీ అత్యధికులకు సందర్శనకు ఇష్టమైన ప్రదేశం తాజ్‌మహల్. 2025 జనవరి - మార్చి త్రైమాసికంలో దేశీయ పర్యాటకులు అత్యధికంగా సందర్శించింది తాజ్‌నే. దాని దరిదాపుల్లో మరేవీ లేవు. దేశీయ పర్యాటకులు అత్యధికంగా సందర్శించిన టాప్ - 10 ప్రదేశాల జాబితాలో హైదరాబాద్‌లోని గోల్కొండ కోట 8వ స్థానంలో నిలిచింది.



# తీన్మార్ మల్లన్నపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం



**బీసీ కుల సంఘాల జేఏసీ....**

**కల్వకుంట్ల కవితపై ఏ1గా కేసు నమోదు చేయాలి....**

సికింద్రాబాద్, జులై 13 (వాయిస్ టుడే ప్రతినిధి): కల్వకుంట్ల కవిత జాగృతి అనుచరులు, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పై, క్యూ న్యూస్ ఆఫీస్ పై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని బీసీ కుల సంఘాల జేఏసీ రాష్ట్ర కన్వీనర్, కల్లుగీత సంఘాల సమన్వయ కమిటి చైర్మన్ బాలగౌని బాలరాజ్, సమన్వయ కమిటి రాష్ట్ర కన్వీనర్ అయిలి వెంకన్న గౌడ్, సుగూరి దుర్గయ్య గౌడ్లు అన్నారు. ఆదివారం కవిత జాగృతి అనుచరులతో చేసిన దాడిలో గాయపడ్డ మల్లన్న ను వారు పరామర్శించారు. అనంతరం చిక్కడపల్లిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడారు. బీసీ సమస్యలపై రాజీలేని పోరాటం చేస్తున్న మల్లన్న పై అనుచిత వ్యాఖ్యాలు చేశారనే నేపంతో ఆయన కార్యాలయాన్ని ద్వంసం చేయడంతో పాటు మల్లన్న ను, అందులో పనిచేస్తున్న సిబ్బందిపై దాడులు చేయడం హేయమైన చర్య అని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కల్వకుంట్ల కవిత కు బీసీల పై ప్రేమ గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. ప్రశ్నించే వారిపై దాడులు చేయడం, వారిని భయభ్రాంతులకు గురి చేయడం సరైంది కాదన్నారు. వెంటనే తీన్మార్ మల్లన్నకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి తీన్మార్ మల్లన్న పై దాడి చేసినవారి మీద కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. మల్లన్న పై దాడి చేసి హత్య చేయాలని చూసిన ప్రతి ఒక్కరిని చట్టపరంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి, డిజిపీ స్పందించి ఎ1 గా కల్లకుంట్ల కవిత పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, నాయకులు వట్టే జానయ్య యాదవ్, పొలిటికల్ జేఏసీ కో చైర్మన్ హరిశంకర్ గౌడ్ తదితరులు ఉన్నారు.



## మొక్కలు నాటే కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్

**బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి మరియు బీజేపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి**

కుత్బుల్లాపూర్ జులై 13(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి జీడిమెట్ల గ్రామం లో గాంధీ విగ్రహం వద్ద గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోది భారత ప్రధానిగా 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా "లిసంకల్ప్ సే సిద్ధి కార్యక్రమంలిలో భాగంగా లిప్రకృతి ఎన్విరాన్మెంట్ సొసైటీ (మూగ జయశ్రీ సీఈఓ)లిసహకారంతో 500 మొక్కల పంపిణీ మరియు మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసి మొక్కలు నాటే కార్యక్రమం లో పాల్గొన్న బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటెల రాజేందర్ బీజేపీ 132 జీడిమెట్ల డివిజన్ కార్పొరేటర్ చెరుకుపల్లి తారా చంద్రారెడ్డి మరియు బీజేపి మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.

ఈ కార్యక్రమం లో బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కన్వినర్ డా.ఎస్.మల్లారెడ్డి, గీతామూర్తి, విగ్నేష్, గిరివర్ధన్ రెడ్డి,శేఖర్ యాదవ్, ఎం.ఎస్.వాసు,శివాజీ,నటరాజ్ గౌడ్,డివిజన్ అధ్యక్షులు జోగిని రాజు,విజయాందర్,మణికంఠ, తిరుపతయ్య,శంకర్ నాయక్,సంజీవ్ రెడ్డి,ప్రభాకర్ రెడ్డి,వీరారెడ్డి,నార్లకంటి ప్రతాప్,చక్రి,జాన్సీ, మహేష్,ప్రవీణ్ గౌడ్, బలరాం,నాగదీప్ గౌడ్, అరవింద్,సతీష్,గంగాధర్,ఎశ్వంత్,పాపయ్య, జానకిరామ్,ప్రసాద్ శర్మ,రమేష్,బాలరాజు, రాజు, నవీన్ రెడ్డి, అంజయ్య, వీరేశం, నాగమణి, పద్మారెడ్డి, కృష్ణవేణి, దీపిక, సోనీ, శ్రావణ్, రవీందర్,శ్రీనివాస్,శ్రీకాంత్,శ్రీను,శ్రవణ్, మూర్తి,హేమంత్ తదితరులు పాల్గొన్నారు.

## విశ్వబ్రాహ్మణులకు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**జేఏసీ కన్వీనర్ అనంతోజు బ్రహ్మచారి**



సికింద్రాబాద్, జులై 13 (వాయిస్ టుడే ప్రతినిధి): రాష్ట్రంలో కులవృత్తులు కనుమరుగై గ్రామాల్లో పనులు లేక ఆర్థిక భారంతో అప్పుల బాధతో విశ్వ బ్రాహ్మణులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలంగాణ విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘాల జేఏసీ కన్వీనర్ అనంతోజు బ్రహ్మచారి ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలకు 42% రిజర్వేషన్ల పై క్యాబినెట్ మీటింగ్ లో ఆర్డినెన్స్ పై నిర్ణయం తీసుకోడాన్ని స్వాగతిస్తూ సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అనంతోజు బ్రహ్మచారి మాట్లాడుతూ విశ్వకర్మలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే ముఖ్యమంత్రి ప్రత్యేక చొరవ తీసుకొని పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న విశ్వబ్రాహ్మణులు పనులు లేక పస్తులు ఉంటున్నారని, విశ్వబ్రాహ్మణులు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి వెంటనే కార్పొరేషన్ ఏర్పాటు చేసి పాలక మండలిని నియమించాలని డిమాండ్ చేశారు. 1000 కోట్ల బడ్జెట్ ను మంజూరు చేయాలన్నారు. 50 సంవత్సరాల నిండిన విశ్వబ్రాహ్మణ వృత్తిదారుల కు 5000 పెన్షన్ ఇవ్వాలని, గత ప్రభుత్వం మంజూరు చేసిన ఐదు కోట్ల కంటే మరో 20 కోట్ల రూపాయలను విశ్వబ్రాహ్మణ ఆత్మగౌరవ భవనానికి మంజూరు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. కులగనన లో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ కులంగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో కో కన్వీనర్ నరసింహ చారి, కౌలే జగన్నాథం, సిద్ధాంతం శ్యామల, కూచం గారి సుజాత తదితరులు పాల్గొన్నారు.

## శిలాఫలకంపై దివంగత మాగంటి పేరు వేయని కాంగ్రెస్ నాయకులు: మాగంటి వజ్రనాథ్




జూబ్లీహిల్స్ 13 జులై (వాయిస్ టుడే) దివంగత నేతకు ఘోర అవమానం... కనీసం ప్రోటోకాల్ పాటించని కాంగ్రెస్ ప్రభుత్వం.. జూబ్లీహిల్స్ నియోజకవర్గం లో ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ పేరును తుడిచిపెట్టాలనే దుర్బుద్ధి.. ఇలాంటి నీతిమాలిన చర్యలను దిగజారింటాన్ని గర్హిస్తున్నాం..మాగంటి వజ్రనాథ్ .. యూసఫ్ గూడా డివిజన్ కమలాపురి కాలనిలో సి సి రోడ్ కోసం వేసిన శిలాఫలకంలో దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ గారి పేరు చేర్చకపోవడంతో వారి అన్న మాగంటి వజ్రనాథ్ సీరియస్ అయ్యారు..3 సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తికి, ఆహర్నిశలు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడిన వ్యక్తిని ఇలా చెయ్యడం ఘోరంగా అవమానించడమేనని, ఇలాంటి చర్యలకు కచ్చితంగా జూబ్లీహిల్స్ ప్రజలు తగిన బుద్ధి చెపుతారని మాగంటి వజ్రనాథ్ తెలిపారు..

## ఉషోదయ కాలనీ ఫేజ్ 3 వెల్ఫేర్ అసోసియేషన్‌ను అభినందించిన కార్పొరేటర్ రావుల శేషగిరి




కుత్బుల్లాపూర్ జులై 13(వాయిస్ టుడే): జిహెచ్ఎంసి కార్పొరేటర్ రావుల శేషగిరి ఉషోదయ కాలనీ ఫేజ్ 3 సోషల్ అండ్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్తగా ఏర్పడిన కమిటీకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.కాలనీ అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని కార్పొరేటర్ హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రవికాంత్ మాట్లాడుతూ ఉషోదయ కాలనీ ఫేజ్ 3 సోషల్ అండ్ కల్చరల్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్తగా ఏర్పాటు చేసుకోవడం జరిగింది.ముఖ్య ఎజెండా కలని అభివృధి చేసుకోవడమే కాకుండా కల్చరల్ ప్రోగ్రామ్స్ ఫెస్టివల్ ప్రోగ్రామ్స్ అందరు కలిసి చేసుకోవాలి అన్నారు.ఈ మీటింగ్ వచ్చిన కలని వాసులు పెద్దలు మహిళలు చున్నారులు అందరికీ ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నూతన అధ్యక్షుడు మిస్టర్ రవికాంత్, సలహాదారులు శ్యామ్ ప్రసాద్, సంబశివరావు, జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ మిస్టర్ లోవ కుమార్, వైస్ ప్రెసిడెంట్లు రఘుపతి రెడ్డి, వెంకన్న, ఎం.డి. జమీల్, ఉపేందర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ మిస్టర్ సురేష్, జాయింట్ సెక్రటరీలు సోమియొద్దిన్, సూర్య మౌళి, వెంకటేష్, ఆర్గనైజింగ్ సెక్రటరీలు రవీంద్ర రెడ్డి, మణికంఠ, గణేష్, లేడీ సెక్రటరీలు దివ్య, అనిత, ఖజానాదారు మిస్టర్ నర్సింహా చారి, జాయింట్ ఖజానాదారులు సతీష్, ధర్మ రాజు, ఎగ్జిక్యూటివ్ సభ్యులు మారుతీ నాయుడు, నాగేశ్వరరావు, అంజనేయులు, సత్యనారాయణ, ప్రవీణ్, తులసిరాం, వంశీధర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ లాగే కల్తీ కల్లుపై ఉక్కు పాదం మోపాలి....


**కల్తీ కల్లు ఘటనపై చర్యలు తీసుకోవాలి**

**మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్ గ్రేషియ ఇవ్వాలి....**

**అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా....**



సికింద్రాబాద్, జులై 13 (వాయిస్ టుడే ప్రతినిధి): అనేకమంది మరణాలకు కారణమైన కల్తీకల్లు పై డ్రగ్స్ లాగే ఉక్కు పాదం మోపాలని, కల్తీ కల్లు ఘటనపై చర్యలు తీసుకోవాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా డిమాండ్ డిమాండ్ చేసింది. ఆదివారం ఐద్వా రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ఐద్వా బృందం పరామర్శించింది. అనంతరం చిక్కడపల్లిలో ని కార్యాలయం లో ఐద్వా రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఆర్ అరుణ జ్యోతి, మల్లు లక్ష్మి లు మాట్లాడారు. మృతుల కుటుంబాలకు రూ.కోటి ఎక్స్ గ్రేషియ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కల్తీ కల్లు ప్రమాద ఘటనలో ఇప్పటివరకు 7 గురు చనిపోయారని, మిగిలిన వారందరూ చికిత్స పొందుతున్నారన్నారు. చికిత్స పొందుతున్న వారిలో మరో 7 గురి పరిస్థితి విషమంగా ఉందన్నారు. వీరికి కిడ్నీ ఇన్ఫెక్షన్ కారణంగా డయాలసిస్ చేస్తున్నారన్నారు. ఈ ఘటన చాలా తీవ్రమైనదిగా పరిగణించాలన్నారు. కల్లు కాంపౌండ్ల యాజమాన్యాలు లాభాపేక్ష తో రసాయనాలతో కృత్రిమంగా కల్లును తయారుచేసి ప్రజలను ఆర్థికంగానూ, అనారోగ్య పరంగాను తీవ్ర నష్టాన్ని కలిగిస్తూ వారి ప్రాణాలతో చెలగాటమాడుతున్నారన్నారు. ఈ ఘటన అందుకు ఒక ఉదాహరణ అని అన్నారు. పేద ప్రజల మరణాలకు కారణమైన యాజమాన్యాలపై సమగ్ర విచారణ జరిపి, హత్యా నేరం కింద కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఎక్సైజ్ శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు చేపట్టి ఉంటే ఈ ఘటన జరిగి ఉండేది కాదనీ, కావున అధికారుల పైనా తగు చర్యలు చేపట్టాలన్నారు. బాధితులను పరామర్శించిన బృందం లో ఐద్వా రాష్ట్ర కోశాధికారి మాచర్ల భారతి, రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఎం. వినోద తదితరులు పాల్గొన్నారు.



## గాజులరామారంలో చిత్తరమ్మ తల్లిని దర్శించుకున్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

కుత్బుల్లాపూర్ జులై 13(వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని గాజులరామారంలో ప్రసిద్ధిగాంచిన చిత్తరమ్మ తల్లి దేవస్థానన్ని లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి దర్శించుకొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.వేదపండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు పొందారు. అనంతరం కూన శ్రీశైలం గౌడ్ తెలంగాణ మేర కుల రాష్ట్ర సంక్షేమా సంఘం ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు..అలాగే పలువురు బోనాల పండుగకు ముఖ్యతిధిగా హాజరువ్వాలని ఆహ్వానాలు అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, భక్తులు,తదితరులు పాల్గొన్నారు..



## ఉచిత హెల్త్ క్యాంపు ప్రారంభించిన డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్

కుత్బుల్లాపూర్ జులై 13(వాయిస్ టుడే): నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 7వ డివిజన్ లో శ్రీనివాస్ నగర్ పార్క్ లో సిటీ న్యూరో సెంటర్ మియాపూర్ వారి ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ,మాజీ కార్పొరేటర్ రాఘవేంద్ర రావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ క్యాంపులో పలు రకాలైన వైద్య పరీక్షలు ఉచితంగా నిర్వహిస్తున్నారు కావున ప్రజలు ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అలాగే ఉచిత హెల్త్ క్యాంప్ సేవలు నిర్వహిస్తున్న సిటీ న్యూరో సెంటర్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిటీ న్యూరో సెంటర్ వైద్యులు డాక్టర్ సాయి దినేష్, చక్రధర్ రెడ్డి, ఆప్తో గుప్తా, ప్రజలుపాల్గొన్నారు.



## శంభీపూర్ గ్రామంలో ఘనంగా ఆషాడ బోనాల జాతర

**బోనాల వేడుకల్లో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు**

కుత్బుల్లాపూర్ జులై 13(వాయిస్ టుడే) కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ గ్రామంలో ఆషాడ బోనాల పండుగ సందర్భంగా నిర్వహించిన జాతరలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు .. ఈ సందర్భంగా వారు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, కొలుకుల జగన్, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, భౌరంపేట్ పాక్స్ చైర్మన్ మిద్దెల బాల్ రెడ్డి, మాజీ కౌన్సిలర్లు శాంభీపూర్ క్రిష్ణ, బుచ్చి రెడ్డి, మహేందర్ యాదవ్,125 డివిజన్ బీఆర్ఎస్ ప్రెసిడెంట్ విజయ్ రామ్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ అర్కల జీతయ్య, మరియు సీనియర్ నాయకులు, యూత్ నాయకులు, గ్రామ సభ్యులు, స్థానికులు, తదితరులు పాల్గొన్నారు..




## కృష్ణ లైఫ్ క్యూర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు

కుత్బుల్లాపూర్ జులై 13(వాయిస్ టుడే): నియోజవర్గంలోని 129 డివిజన్లో షాపూర్ నగర్ లో కృష్ణ లైఫ్ క్యూర్ హాస్పిటల్ డాక్టర్ బట్ట రాకేష్ కుమార్ యాదవ్ (%ఎఎంం%, ఎమ్, స్ ఒరేహొపాడిక్స్ ), డాక్టర్ బట్ట నవీన (అబ్బుర్టిక్స్ మరియు గ్యాస్ట్రాలజీ ) ఆధ్వర్యంలో ఉచిత హెల్త్ క్యాంపు నిర్వహించడం జరిగింది. డాక్టర్ బట్ట రాకేష్ కుమార్ మాట్లాడుతూ కార్యక్రమానికి విశేష స్పందన లభించిందని కార్యక్రమంలో వచ్చిన వారికి టెస్టు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వడం జరిగింది అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బట్ట బాలకృష్ణ, ప్రతాప్ యాదవ్, మరియు వివిధ ఫార్మా కంపెనీల వచ్చి సహకరించినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.



## శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారికి పట్టు వస్త్రాలు సమర్పించిన ముఖ్యమంత్రి

సికింద్రాబాద్, జులై 13 (వాయిస్ టుడే ప్రతినిధి): లష్కర్ బోనాల ఉత్సవాల సందర్భంగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సికింద్రాబాద్ శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మ వారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలకగా, ముఖ్యమంత్రి అమ్మ వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం అమ్మ వారికి బోనం సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరి పై అమ్మ వారి ఆశీస్సులు ఉండాలని ప్రార్థించారు. ఈ ప్రత్యేక పూజల కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సలహాదారులు వేం నరేందర్ రెడ్డి, హర్కర వేణుగోపాల్ రావు, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, శాసనసభ్యులు దానం నాగేందర్, శ్రీగణేశ్, దేవాదాయ శాఖ ఉన్నతాధికారులతో పాటు దక్కన్ మానవ సేవా సమితి ప్రతినిధులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి స్కేటింగ్ పోటీల్లో గోల్డ్ మెడల్ సాధించిన సాయిప్రణవ్

సికింద్రాబాద్, జూలై 13 (వాయిస్ టుడే ప్రతినిధి): హైదరాబాద్ డిస్ట్రిక్ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 ఆధ్వర్యంలో బోరంపేట్ లో నిర్వహించిన 68వ ఎస్జిఎఫ్ ఇంటర్ డిస్ట్రిక్ట్ స్టేట్ లెవెల్ స్కేటింగ్ పోటీల్లో తార్నాక డివిజన్ లాలపేట కు చెందిన దర్శనం సాయిప్రణవ్ మొదటి స్తానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించారు. సాయిప్రణవ్ తార్నాక లోని నారాయణ స్కూల్లో 10వ తరగతి చదువుతున్నాడు. ఈ మేరకు పాఠశాల యాజమాన్యం ఆయనను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## శ్రీశ్రీశ్రీ కొండపోచమ్మ దేవాలయం ఉత్సవ కమిటీ ఏర్పాటు...

సికింద్రాబాద్/చెంగిచెర్ల, జులై 13 (వాయిస్ టుడే ప్రతినిధి): నూతనంగా చెంగిచెర్ల లోని శ్రీశ్రీశ్రీ కొండ పోచమ్మ దేవాలయానికి, సంవత్సర కాలం పాటు సేవా దృక్పథంతో పని చేసేందుకు గాను నూతనంగా ఉత్సవ కమిటీని ఏర్పాటు చేసుకున్నారు. ఈ కమిటీని దేవాలయ ఆవరణలో వివిధ పార్టీల నాయకులు మాజీ కార్పొరేటర్లు, చెంగిచెర్ల వివిధ కాలనీల ప్రెసిడెంట్ సెక్రటరీలు, చెంగిచెర్ల ప్రజలు అందరి సమక్షంలో సభను ఏర్పాటు చేసుకొని కమిటీని ఎన్నుకున్నారు. ఆలయ వ్యవస్థాపకులు చైర్మన్ బింగ జంగయ్య యాదవ్, ఆలయ నిర్మాణ శాశ్వత కమిటీ సభ్యులు బండారి మల్లేష్ యాదవ్, జాలపు జోగి రెడ్డి, గుడిగుంట్ల పర్వతాలు, వేముల మహేందర్ రెడ్డి, కోన నరేందర్ లను సలహాదారులు గా తలారి ఎల్లయ్య ముదిరాజ్, పీర్లపల్లి ఆదిరెడ్డి, బింగి నరేష్ యాదవ్, ఎం వెంకటేష్ ముదిరాజ్, ఇస్లామిక్ ఠాగూర్ నాయక్, ఎం. మల్లేష్ యాదవ్, కౌడ్ బీరయ్య, లక్ష్మణ్ నాయక్, సోమేశ్ వాటర్ ఫిల్టర్ నరేష్, రమణ రావు, గుడి కమిటీ మెంబర్స్ నరిగే రమేష్ (అధ్యక్షుడు) వైస్ ప్రెసిడెంట్, మరకంటి అశోక్ రెడ్డి మొదలగువారులను నియమించారు. ఈ కార్యక్రమంలో పల్లె శేఖర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి, పేరబోయిన వెంకటేశ్వర్లు, కొత్తపల్లి యుగేందర్, జనరల్ సెక్రెటరీ అమ్మి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ చిన్న ముదిరాజ్, తోట శ్రీనివాస్ యాదవ్, రామ్ నాయక్, ఈ శ్రీనివాస్ కోశాధికారి నీలం శ్రీనివాస్, ఆర్గనైజర్ సెక్రెటరీ బి సతీష్ యాదవ్, భాను చారి, భరత్ కుమార్ .ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పాటకు ప్రాణం పల్లవి....

### మురళీమోహన్ రాజు...

సికింద్రాబాద్, జులై 13 (వాయిస్ టుడే ప్రతినిధి): పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం గాంధీనగర్ లోని ఆశిష్ స్టూడియో నందు రాగాల పల్లకి స.రి.గ.మ.మ.ప. కలిసి పాడుదాం కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన వ్యాఖ్యాన శిరోమణి డాక్టర్ వేముల రత్తయ్య హాజరై మాట్లాడుతూ కళాకారులు ఆశించే నిజమైన బహుమతి ప్రోత్సాహం మాత్రమేనని అన్నారు. పూర్వకాలంలో పల్లెల్లో రోజంతా పనిచేసినా, తన మనసుకి నచ్చిన పాటలు విని చేసిన కష్టాన్ని కూడా మరిచిపోయేవారనీ, పాటకు అంత శక్తి ఉంటుందని తెలిపారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కె.మురళీమోహన్ రాజు మాట్లాడుతూ పాట మీద ఉన్న ప్రేమతో వివిధ జిల్లాల నుండి విచ్చేసిన కళాకారులు ఏమి ఆశించరు. అటువంటి కళాకారులను అభినందించడం మా బాధ్యతగా భావిస్తున్నాం, మీ పాటలతో ప్రేక్షకులకు ఆనందాన్ని అందించాలని కోరారు. అనంతరం కళాకారులను మొమెంటో, మెడల్ తో సత్కరించారు. ఈకార్యక్రమంలో గాంధీ సోషల్ వెల్ఫేర్ ట్రస్ట్ నిర్వాహకులు గాంధీ నాగరాజన్, ఆర్గనైజర్ పూనిపర్తి కృష్ణవేణి, వివిధ జిల్లాల గాయని గాయకులు తదితరులు పాల్గొన్నారు.





## నాంపల్లి కోర్టులో ఘనంగా జరిగిన న్యాయవాదుల బోనాల సంబరాలు



హైదరాబా, జులై 13(వాయిస్ టుడే) హైదరాబాద్ నగరం పరిధిలోని నాంపల్లి క్రిమినల్ కోర్టు ఆవరణలోని కనకదుర్గాదేవి ఆలయంలో న్యాయవాదుల బోనాల సంబరాలు ఘనంగా జరిగాయి. మహిళా న్యాయవాదులు తలపై బోనాలను ఎత్తుకుని అమ్మవారికి సమర్పించి భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. జంట నగరాలు, రంగారెడ్డి జిల్లా కోర్టులకు సంబంధించిన పలువురు న్యాయవాదులు కుటుంబ సమేతంగా కనకదుర్గ దేవి అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. పోతరాజుల నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో నాంపల్లి క్రిమినల్ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షులు రవి కిషోర్, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ గౌడ్, ఉపాధ్యక్షులు చంద్రమోహన్, న్యాయవాదులు ఓం ప్రకాష్, డి వెంకటేష్, కడేకర్ల సత్యనారాయణ, కంచుకట్ల ప్రకాష్,అబ్దుల్ ఖదీర్, కొండూరు వినోద్ కుమార్, పట్నం చంద్రశేఖర్, సురేఖ సింగ్, సుగుణ,పోకల వెంకటేష్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




## టి ఎస్ యు స్థాపనకు హర్ష వ్యక్తం చేస్తూ ర్యాలీ

సికింద్రాబాద్/రాజేంద్రనగర్ జూలై 13 (వాయిస్ టుడే ప్రతినిధి): భారతదేశపు మొట్టమొదటి జాతీయస్థాయి సహకార విశ్వవిద్యాలయం (త్రిభువన్ సహకార విశ్వవిద్యాలయం) ను గుజరాత్ ఆనంద్ నగర్ లో కేంద్ర మంత్రి అమిత్ షా శంకుస్థాపన చేసినందుకు గాను ఇన్స్టిట్యూట్ ఆఫ్ కో ఆపరేటివ్ మేనేజ్మెంట్ (ఐ సి ఎం) హైదరాబాద్ హర్షం వ్యక్తం చేస్తూ ఐసిఎం ఆధ్వర్యంలో ఉద్యోగులు డాక్టర్ ఆర్. గణేశన్ అధ్యక్షతన రాజేంద్రనగర్ ఎన్ఐఆర్డీ లో ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీలో ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## ఆలయ నిర్వాహకులు ఆర్. వి. మహేందర్ కుమార్‌కు సత్కరించిన బి ఆర్ ఎస్ నాయకులు

హైదరాబాద్ : జులై 13(వాయిస్ టుడే) నగరంలోని గోషామహల్ నియోజకవర్గం ఉస్మాన్ గంజ్ మెయిన్ రోడ్డు లోని శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయ కమిటీ చైర్మన్ వినయ్ కిషోర్ కమిటీ సభ్యుల ఆహ్వానం మేరకు గోషామహల్ నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ ఆర్. వి. మహేందర్ కుమార్ శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకుని ఆదివారం అమ్మవారికి ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం ఆలయ నిర్వాహకులు ఆర్. వి. మహేందర్ కుమార్ ను బీఆర్ఎస్ పార్టీ నాయకులకు శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు జి. యాదగిరి. నరేందర్ యాదవ్. సి కె రెడ్డి. గణేష్. నవీన్. జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## రిటైర్డ్ బ్యాంకు ఉద్యోగుల బాగోగులు చూసేందుకు యాజమాన్యం సిద్ధంగా ఉంటుంది

### తెలంగాణ గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్ చంద్రశేఖర్




సికింద్రాబాద్, జూలై 13 (వాయిస్ టుడే ప్రతినిధి): రిటైర్డ్ అయిన బ్యాంకు ఉద్యోగుల బాగోగులు చూసుకునేందుకు యాజమాన్యం ఎప్పుడు సిద్ధంగా ఉంటుందనీ తెలంగాణ గ్రామీణ బ్యాంకు జనరల్ మేనేజర్ చంద్రశేఖర్ తెలిపారు. ఆదివారం బాగ్ లింగంపల్లి లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఫెన్షనర్స్ సంఘం ఆవిర్భావ జనరల్ బాడీ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. గ్రామీణ బ్యాంకు రిటైర్డ్ ఉద్యోగుల పింఛన్ సమస్య, ఆరోగ్య భీమా తదితర సమస్యల ను చైర్మన్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో సంఘం నాయకులు కట్ట ప్రసాద్, వెంకటేశ్వర రెడ్డి, వెంకట్ రెడ్డి, సుబ్బారెడ్డి, గోపాల్ రావు, రవికాంత్, గణపతి హెగ్డే, రాజారావు, సుధాకర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



ఆషాడ మాసం బోనాలు పురస్కరించుకొని సికింద్రాబాద్ మహంకాళి అమ్మవారిని కేంద్ర మాజీ మంత్రి మర్రి శశిధర్ రెడ్డి దర్శించుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రజలను సుఖ సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు దయానంద్ ఉన్నారు.

## శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ తల్లి ఆషాఢ మాసం బోనాల ఉత్సవాలకు ఏర్పాటు చేస్తున్న కమిటీ నిర్వాహకులు

కూకట్ పల్లి, జులై 13(వాయిస్ టుడే) ఆశడమాసం బోనాల పండుగ సందర్భంగా కూకట్ పల్లి లోని శ్రీశ్రీశ్రీ చిత్తారమ్మ తల్లి బోనాల జాతర సందర్భంగా కూకట్ పల్లి శ్రీ చిత్తారమ్మ ఆలయంలో కార్యనిర్వహణ అధికారి శ్రీ అంజయ్య తో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు కలిసి వచ్చే ఆదివారం జరిగే బోనాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలని కమిటీ సభ్యులు కార్యనిర్వహణ అధికారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి అంజయ్య, సీతారామచంద్ర స్వామి ఆలయ కమిటీ సభ్యులు మాధవరం శ్రీనివాస్ రావు (టాకిల్), మేకల సుదర్శన్, సి హెచ్ శ్రీనివాస్ గౌడ్, ముసలి బాలరాజ్, తీగల కృష్ణారావు, గుత్తికొండ వెంకట్రావు, అరిగే శ్రీనివాస్, అంకెనపల్లి రమేష్, రాజు యాదవ్, తూర్పుటి కృష్ణవేణి, యంజాల సుజాత, బాషుపాక నాగమణి పాల్గొన్నారు.



## కుత్బుల్లాపూర్ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల టీపీసీసీ లేబర్ సెల్ నూతన నియామకాలు



కూకట్‌పల్లి, జులై 13(వాయిస్ టుడే) ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి, టిపిసిసి ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టి పి సి సి అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ టి పి సి సి లేబర్ సెల్ ఇంచార్జ్ సంఘీశెట్టి జగదీశ్వర్ రావు టి పి సి సి లేబర్ సెల్ చైర్మన్ రాంబాగ్ ప్రకాష్ గౌడ్ నాయకత్వం లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటి లో విభాగమైన లేబర్ సెల్ ను పటిష్టం చేయడానికి ఆదివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా టి పి సి సి లేబర్ సెల్ అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో కొంపల్లి లోని తన కార్యాలయంలో జరిగిన టి పి సి సి లేబర్ సెల్ సమావేశం లో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లోని కుత్బుల్లాపూర్ మరియు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గాల నూతన లేబర్ సెల్ నియామకాలను చేపట్టారు. కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం టి పి సి సి - లేబర్ సెల్ ప్రధాన కార్యదర్శి దువ్వారి తేజశ్వర రావు కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం టి పి సి సి - లేబర్ సెల్ వైస్ ప్రెసిడెంట్లు గా చెవిటి శ్రీనివాస్ మరియు కంచగారు దుర్గయ్య కొంపల్లి మున్సిపాలిటి టి పి సి సి - లేబర్ సెల్ ప్రెసిడెంట్ గా దండు నరేంద్ర రాజు మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గంలోని గుండ్ల పోచంపల్లి మున్సిపాలిటి టి పి సి సి - లేబర్ సెల్ ప్రెసిడెంట్ గా కావలి భాస్కర్ లను నియమించారు. టి పి సి సి లేబర్ సెల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు కాందాడి సుదర్శన్ రెడ్డి అందజేశారు. మాపై నమ్మకంతో ఈ పదవి ఇచ్చిన కాందాడి సుదర్శన్ రెడ్డికి వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా లో కార్మిక విభాగం బలోపేతం చేస్తు కార్మికుల సామాజిక న్యాయం మరియు సమస్యలు పరిష్కారానికి పోరాడాలని అలాగే భవన నిర్మాణ మరియు ఇతర నిర్మాణ రంగ కార్మికులు, సంఘటిత, అసంఘటిత రంగాలకు చెందిన అర్హులైన కార్మికుల సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని టి పి సి సి లేబర్ సెల్ తరపున మీ వంతు సేవ కార్యక్రమాలు చేపట్టాలని కాందాడి సుదర్శన్ రెడ్డి వారికి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయిపేట శ్రీనివాస్, కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, టి పి సి సి లేబర్ సెల్ సోషల్ మీడియా స్టేట్ కో ఆర్డినేటర్ సప్పిడి భాస్కర్, కుత్బుల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షులు కావలి గోపాల్ టి పి సి సి లేబర్ సెల్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఉపాధక్షులు మండల సంపత్ కుమార్, టి పి సి సి లేబర్ సెల్ మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం వర్కింగ్ ప్రెసిడెంట్ సాయిపేట మల్లేష్, కాంగ్రెస్ నాయకులు గుండా వినోద్, ఉదయ్ గౌడ్, ఎం. కిషన్, బండారి వెంకట్, శివాజీ, ఇబ్రహీం, పూర్ణ చందర్

# 32 డివిజన్లో బోనాల సందడి

## కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పల్లం పద్మా రవి



వరంగల్ ( వాయిస్ టుడే ) జులై 13 : వరంగల్ తూర్పు 32 డివిజన్లో ఆదివారం బండి వారి వీధి గద్దె గుండ్ల మైసమ్మ దేవాలయంలో బోనాల కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ అల్లం పద్మా రవి, మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య, దేవాలయ కమిటీ సభ్యులు బండి సమ్మయ్య, బండి రవి, సునీత,బండి బాచి,డివిజన్ అధ్యక్షులు సందీప్ పటేల్,రమేష్,ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పోచమ్మ గద్దెకు శంకుస్థాపన చేయడం జరిగింది. మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి తమ బోనాలు సమర్పించారు.



# కుమ్మరుల సంక్షేమానికి పాటుపడాలి

తొర్రూరు, జులై 13 వాయిస్ టుడే : కుమ్మర సామాజిక వర్గ సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని రాష్ట్ర కుమ్మర సంక్షేమ సంఘం నియోజకవర్గ కన్వీనర్ సముద్రాల సోమయ్య డిమాండ్ చేశారు. ఆదివారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో రాష్ట్ర కుమ్మర సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సముద్రాల సోమయ్య మాట్లాడుతూ కుమ్మరుల కష్టానికి తగిన ఫలితం దక్కడం లేదన్నారు. ఆధునికత పేరుతో వచ్చిన ఆవిష్కరణలతో ఈ వృత్తి కనుమరుగవుతోందన్నారు. ఒకవైపు పెరుగుతున్న ధరలు మరోవైపు కుమ్మరి కులస్థులు తయారుచేసిన కుండలు,రంజన్లకు డిమాండు లేకపోవటంతో తయారుచేసిన ఉత్పత్తులు విక్రయా లకు నోచుకోవడం లేదన్నారు.రాష్ట్రంలో అమలులో ఉన్న పంచా యతీరాజ్ చట్టం–2018ను సంవరించి, ఆర్డినెన్సను తేవడం ద్వారా 42 శాతం రిజర్వేషన్లను వర్తింపజేయడానికి మంత్రివర్గం తీసుకున్న నిర్ణయాన్ని అన్నివర్గాలు హర్షిస్తున్నాయన్నారు.కుమ్మర సామాజిక సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేయాలన్నారు.

### శ్రీ మల్లికార్జున కుమ్మర సంఘం నూతన కమిటీ ఎన్నిక...

శ్రీ మల్లికార్జున కుమ్మర సంఘం చర్లపాలెం నూతన కమిటీని మండల పరిశీలకులు కొండాపురం సైదులు, వెలిశాల సమ్మయ్య ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గ్రామ అధ్యక్షునిగా సముద్రాల యాకయ్య,గౌరవ అధ్యక్షునిగా సముద్రాల లింగయ్య, ఉపాధ్యక్షులుగా నెల్లుట్ల నర్సయ్య, ప్రధాన కార్యదర్శిగా సముద్రాల లక్ష్మీ నర్సయ్య,కోశాధికారిగా నెల్లుట్ల సంపత్ లు ఎన్నికయ్యారు. సలహాదారులుగా సముద్రాల కొమురయ్య, మల్లయ్య, సమ్మయ్య, యాకయ్య, నెల్లుట్ల బిక్షం, సముద్రాల ఉప్పలయ్య, సముద్రాల వెంకటేశ్వర్లు,కమిటీ సభ్యులు నియమితులయ్యారు.

# తీన్మార్ మల్లన్నపై దాడి పిరికి పందల చర్య

కూకట్ పల్లి, జులై 13(వాయిస్ టుడే): శాసన మండలి సభ్యులు తీన్మార్ మల్లన్న పై జరిగిన డాడీ పిరికి పందల చర్య అని, మున్నూరుకాపు ఐక్య పోరాట సమితి, అధ్యక్షులు కొండూరు వినోద్ కుమార్, బీసీ యాక్షన్ కమిటీ నాయకులు, కంచుకట్ల ప్రకాష్ గడేకర్ల (గద్వాల) సత్యనారాయణ, పుంజాల దత్తుమూర్తి, తిరుపతి శ్రీనివాస్, మడిగెల భాస్కర్ రావు, తదితరులు తీవ్రంగా ఖండించారు. ప్రజల గొంతుకను అడ్డుకోవడం ఎవరి తరం కాదని, ఇకపై ఎవరైనా బిసి నాయకులపై దాడికి ప్రయత్నిస్తే పరిణామాలు చాలా తీవ్రంగా ఉంటాయని వారు హెచ్చరించారు. తీన్మార్ మల్లన్న పై దాడికి పాల్పడిన దుండగులను తక్షణమే అరెస్టు చేసి చట్టప్రకారం శిక్షించాలని వారు డిమాండ్ చేశారు.ం

## శబరి పీఠం ప్రాంగణంలో గణపతి దేవాలయ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన: రాజ్ కుమార్ రెడ్డి

### గురుస్వాములతో కలిసి దేవాలయ నిర్మాణ కొలతల పరిశీలన

నారాయణపేట, వాయిస్ టుడే: నారాయణపేట జిల్లా కేంద్రంలోని వల్లంపల్లి రోడ్డులో ఉన్న శబరి పీఠం దేవాలయ ఆవరణలో భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో నిర్మించనున్న శ్రీ గణపతి దేవాలయ నిర్మాణానికి సంబంధించిన కొలతలను ఆదివారం దేవాలయ నిర్వాహకులు, గురుస్వాములతో కలిసి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. త్వరలోనే శ్రీ గణపతి దేవాలయ నిర్మాణానికి గురుస్వాములు, భక్తులతో కలిసి శంకుస్థాపన చేస్తామని రాజ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. శబరి పీఠం ప్రాంగణంలో గణపతి ఆలయాన్ని నిర్మించాలని జనవరి మాసంలో రాజ్ కుమార్ రెడ్డిని కలిసి విన్నవించడం జరిగిందని, కోరిన వెంటనే గణపతి దేవాలయ నిర్మాణానికి సహకరించారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కాకర్ల భీమయ్య, అప్పి, జంగిటి వెంకటేష్, బాబు, తిప్పన్న, కృష్ణ, బాలు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, వై.సంతోష్, శివరాజ్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నర్సింహ, నాగురావు, అశోక్, కృష్ణ యాదవ్, రాజు పాల్గొన్నారు.



# బీసీ బిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం

బీసీ బిడ్డ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై అతనికి సంబంధించిన మెడిపల్లిలోని %ూ%న్యూస్ ఛానల్ ఆఫీస్ పై దాడి చేసిన జాగృతి కార్యకర్తలు, ఎమ్మెల్సీ కవిత అనుచరుల మీద తక్షణమే పోలీస్ శాఖ వారు కేసు నమోదు చేసి కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదివారం నల్గొండ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్, బిసి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపెందర్ లు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా లింగంగౌడ్, దీపెందర్ లు మాట్లాడుతూ %ూ% న్యూస్ ఆఫీస్ పై జాగృతి గుండాలు దాడి చేసి ఆఫీసులోని పర్మిషన్ ధ్వంసం చేయడమే కాకుండా అక్కడ ఉన్నటువంటి సిబ్బందినీ భయభ్రాంతులకు గురిచేసి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై దాడి చేసిన చర్యను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. బడుగుల గొంతుక వినిపించే న్యూస్ ఛానల్ పై దాడి చేయడం అంటే రెండు కోట్ల మంది బీసీల మీద దాడి చేయడమేనని అన్నారు. ఈ దుశ్చర్య మీద ప్రభుత్వం దృష్టి సారించి తక్షణమే దోషులను పట్టుకుని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు బొళ్ల నాగరాజు, జిల్లా కార్యదర్శి ఎలిజాల వెంకటేశ్వర్లు, శేరి రవీందర్, నారగొని వెంకట్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# కాకతీయ యూనివర్సిటీ భూములను కాపాడాలి

## – జస్టిస్ చంద్రకుమార్ కు విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేత

వరంగల్ ( వాయిస్ టుడే ) జూలై 13: కాకతీయ యూనివర్సిటి భూములను కాపాడాలని, యూనివర్సిటీ భూములలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టవద్దని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రీటైర్డ్ జడ్జి జస్టిస్ చంద్రకుమార్ కి ఆదివారం వినతి పత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ యూనివర్సిటీ కి భవిష్యత్తులో చాలా రకాల కోర్సులు అందుబాటులోకి వస్తాయి వాటికీ అనుగుణంగా భవనాలు, విద్యార్థులకు సరిపడా హాస్టల్స్, నూతన ఆవిష్కరణల కోసం రీసెర్చ్ సెంటర్లు, అధ్యయన కేంద్రాలు చాలా వరకు భూములు అవసరం పడతాయి కావున ఏదైతే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు నిర్మాణం కోసం యూనివర్సిటీ పాలకమండలి 15 ఎకరాలను కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని భవిష్యత్తు యూనివర్సిటీ అవసరాల దృశ్య రెసిడెన్షియల్ స్కూల్ నీ ఇతర ప్రభుత్వ భూములలో నిర్మించాలన్నరు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున,డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, ఎస్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్, ఏఐడీఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ లతోపాటు విద్యార్థి సంఘ నాయకులు ఉప్పుల శివ, రాజు, చెట్టుపల్లి శివ కుమార్, రాజేష్ పాల్గొన్నారు.

# నటుడు కోటా శ్రీనివాసరావు మృతి పట్ల సంతాపం తెలిపిన నటుడు శీలం శ్రీనివాసరావు




వాయిస్ కూడా ప్రతినిధి బోయినపల్లి జూలై 13 : నటుడు కోటా శ్రీనివాసరావు మృతి చెందడం తనను కలిసిందని ఆయన మృతి పట్ల సంతాపం తెలుపుతున్నట్లు నటుడు శీలం శ్రీనివాసరావు తెలిపారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రముఖ విలక్షణ నటుడు కోట శ్రీనివాసరావు తో నేను ఒక సినిమాలో నటించడం నా అదృష్టంగా భావించి చేయగా కోట శ్రీనివాసరావు నన్ను కొత్తయినా పర్వాలేదు బాగు చేసావా అబ్బాయి అని నన్ను నా భుజాలపై చేయి వేస్తూ నన్ను అభినందించడాని గుర్తు చేశారు. కోట శ్రీనివాసరావు ఆశీర్వాదాలు నాకు ఆ దేవుడిచ్చిన వరంగా కళామ తల్లిని నమ్ముకుని సినిమాలలో నటిస్తున్నానీ అన్నారు. కోట శ్రీనివాసరావు మరణం పట్ల నేను బాధపడుతూ వారి యొక్క కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ వారి ఆత్మ శాంతి చేకూరాలని ఆ భగవంతుని వేడుకుంటున్నానని తెలుపుతూ ఆయనతో నటించిన కొన్ని చిత్రాలను పొందుపరిచారు.

# జాతీయ మానవ హక్కుల కమిటీ తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ గా బొడ్డు మల్లేశ్వర రావు



ముదిగొండ మండలం జూలై 13 వాయిస్ టుడే : జాతీయ మానవ హక్కుల కమిటీ జాతీయ అధ్యక్షులు మహమ్మద్ యాసిన్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర చైర్మన్ బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డి అన్న చేతుల మీదుగా తెలంగాణ రాష్ట్ర కో కన్వీనర్ గా ఖమ్మం జిల్లా పెద్దమండవ గ్రామానికి చెందిన బొడ్డు మల్లేశ్వర రావు కి నియామక పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకంతో ఈ పదవి అప్పజెప్పిన జాతీయ అధ్యక్షులు మహమ్మద్ యాసిన్ కి, రాష్ట్ర అధ్యక్షులు బద్దిపడిగా శ్రీనివాస్ రెడ్డికి , రాష్ట్ర జనరల్ సెక్రటరీ మర్రి మహిపాల్ కి,రాష్ట్ర ఈసి మెంబర్ రామ్ చందర్ రావు కి, హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.కమిటీలో ఎలాంటి అసంఘటిత చర్యలు జరగకుండా అందరితో కలిసి మెలసి మంచి కన్వీనర్ గా ఉంటూ కమిటీని ముందుకు తీసుకెళ్తానని అన్నారు.అలాగే రాష్ట్ర ప్రజలకు మానవ హక్కులకు సంబంధించిన ఏ విషయంలో అయినా ఇబ్బందులు కలిగినట్లయితే తనను సంప్రదించాలని అన్నారు,ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేయడం జరుగుతుందన్నారు,ప్రజలకు ఎక్కడ అన్యాయం జరిగిన జాతీయ మానవ హక్కుల కమిటీ అండగా ఉంటుందని అన్నారు.



# ఉప ముఖ్యమంత్రి పిఆర్ఓ రామకృష్ణను పరామర్శించిన ఎంపీ చామల, ఎమ్మెల్యే అయిలయ్య

భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి):– రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి యాదగిరిగుట్ట లోని తన నివాసంలో విశ్రాంతి పొందుతున్న ఉప ముఖ్యమంత్రి పిఆర్వో దుడుక రామకృష్ణను శనివారం భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యలు పరామర్శించారు. రోడ్డు ప్రమాద సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారి వెంట పిసిసి ప్రధాన కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి, పిసిసి సభ్యులు తంగేళ్లపల్లి రవికుమార్, యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షుడు బంధారపు బిక్షపతి, మాజీ కౌన్సిలర్ ముక్కర్ల మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ గుండ్లపల్లి భరత్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు పాండవుల సత్య ప్రకాష్, కళ్ళెం జహంగీర్, ఇంజ నరేష్, ప్రశాంత్, కోల కృష్ణ తదితరులు ఉన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పురోగతి పై క్షేత్రస్థాయిలో మార్నింగ్ వాక్‌లో పర్యటించిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య



భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి):– యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణంలో మార్నింగ్ వాక్ లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య పర్యటించారు. యాదగిరిగుట్ట పట్టణంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పురోగతిని, వార్డుల్లో ఉన్న సమస్యలను తెలుసుకొని పరిష్కార దిశగా కాలనిలో క్షేత్ర స్థాయిలో పర్యటిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పనులు ఎక్కడికి వచ్చాయో లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. త్వరితగతిన ఇళ్ల నిర్మాణం పూర్తి చేస్తే త్వరితగతన బిల్లులు ఇవ్వనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి కావలసిన ఇసుక పట్ల అధికారులు పర్మిషన్ ఇవ్వాలని అన్నారు. గత ప్రభుత్వంలో ఎవరికి ఇల్లు రాలేదని ఈ ప్రభుత్వంలో ప్రతి అర్హునికి ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం జరిగిందని మొదటి విడతగా ఆలేరు నియోజకవర్గంలో 3500 ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు. అదేవిధంగా, ఇందిరమ్మ ఈ ప్రజాప్రభుత్వంలో పార్టీలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వటం జరిగిందన్నారు.



## శబరి పీఠం ప్రాంగణంలో గణపతి దేవాలయ నిర్మాణానికి త్వరలో శంకుస్థాపన: రాజ్ కుమార్ రెడ్డి

### గురుస్వాములతో కలిసి దేవాలయ నిర్మాణ కొలతల పరిశీలన

నారాయణపేట, వాయిస్ టుడే: నారాయణపేట జిల్లా కేంద్రంలోని వల్లంపల్లి రోడ్డులో ఉన్న శబరి పీఠం దేవాలయ ఆవరణలో భీష్మరాజ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో త్వరలో నిర్మించనున్న శ్రీ గణపతి దేవాలయ నిర్మాణానికి సంబంధించిన కొలతలను ఆదివారం దేవాలయ నిర్వాహకులు, గురుస్వాములతో కలిసి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కె.రాజ్ కుమార్ రెడ్డి పరిశీలించారు. త్వరలోనే శ్రీ గణపతి దేవాలయ నిర్మాణానికి గురుస్వాములు, భక్తులతో కలిసి శంకుస్థాపన చేస్తామని రాజ్ కుమార్ రెడ్డి ప్రకటించారు. శబరి పీఠం ప్రాంగణంలో గణపతి ఆలయాన్ని నిర్మించాలని జనవరి మాసంలో రాజ్ కుమార్ రెడ్డిని కలిసి విన్నవించడం జరిగిందని, కోరిన వెంటనే గణపతి దేవాలయ నిర్మాణానికి సహకరించారని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గురుస్వాములు కాకర్ల భీమయ్య, అప్పి, జంగిటి వెంకటేష్, బాబు, తిప్పన్న, కృష్ణ, బాలు, ఫౌండేషన్ సభ్యులు గడ్డం తిప్పన్న, మధుసూదన్ రెడ్డి, గోపాల్ గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, హన్మంతు ముదిరాజ్, వై.సంతోష్, శివరాజ్, నర్సింహనాయుడు, ఎం.సంతోష్, నర్సింహ, నాగురావు, అశోక్, కృష్ణ యాదవ్, రాజు పాల్గొన్నారు.

# తీన్మార్ మల్లన్న పై దాడిని తీవ్రంగా ఖండించిన రాష్ట్ర కాపు జే ఏ సి అధ్యక్షులు చందు జనార్ధన్



హైదరాబాద్:వాయిస్ టుడే శాసనమండలి సభ్యులు తీన్మార్ మల్లన్న పై దాడిని తీవ్రంగా ఖండించిన రాష్ట్ర కాపు జే ఏ సి అధ్యక్షులు చందు జనార్దన్.ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం లో మున్నూరు కాపు ఉన్నతాధికారుల పై ఏసీబీ దాడులు కొనసాగితున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఆదివారం హైదరాబాద్ లో %ూ% న్యూస్ కార్యాలయం లో తీన్మార్ మల్లన్నపై సుమారు 50 మంది వ్యక్తులు మూకుమ్మడి దాడి చేయడం హేయమైన చర్య అని రాష్ట్రంలో బీసీ అగ్ర నాయకులైన తీన్మార్ మల్లన్నకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రక్షణ కలపించాలని సెక్యూరిటీ పెంచాలని రాష్ట్ర కాపు జే ఏ సి అధ్యక్షులు చందు జనార్ధన్ డిమాండ్ చేశారు.రాష్ట్రం మున్నూరు కాపులను గౌరవించాల్సిన భాద్యత రాష్ట్ర ప్రభుత్వం పై ఉందని ఆయన గుర్తు చేశారు.

# మృతురాలి కుటుంబ సభ్యులలో పరమార్శించిన మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్



వాయిస్ టుడే ప్రతినిధి బోయినపల్లి జూలై 13: బోయిన్పల్లి మండలం దేశాయి పల్లి గ్రామంలో పొన్నాల లచ్చయ్య భార్య పొన్నాల కనుకవ్వ హార్ట్ ఎటాక్ తో శనివారం మృతిచెందగా మరణించిన విషయాన్ని తెలుసుకొని చొప్పదండి మాజీ శాసనసభ్యులు సుంకే రవిశంకర్ ఆదివారం వారి కుటుంబ సభ్యులను కలిసి ఆమె చిత్రపటం వద్ద నివాళులర్పించి ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. ఆయన వెంట బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య ,మండల ప్రధాన కార్యదర్శి గుంటి శంకర్, రైతు సంఘం అధ్యక్షులు నిమ్మ శ్రీనివాసరెడ్డి ,బీసీ సంఘం అధ్యక్షులు గురజాల కోటి కత్తెరపాక పరశురాములు తదితరులు ఉన్నారు

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం
హైదరాబాద్
సోమవారం, 14 జూలై 2025

# సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలి

## గంజాయిపై ఉక్కుపాదం మోపుతాం
## మైనర్లకు వాహనాలు ఇస్తే చర్యలు
## ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్

ఇల్లందకుంట జూలై 13 (వాయిస్ టుడే): సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలని ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ సూచించారు. ఆదివారం సాయంత్రం సిరిసేడు లో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై క్రాంతి కుమార్ మాట్లాడుతూ.. సైబర్ నేరాలు బాగా పెరిగాయని, ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. వాట్సాప్ లో వచ్చే లింకులు ప్రెస్ చేయొద్దని దానితో బ్యాంకులో ఉన్న డబ్బులు కట్ అవుతుందని తెలిపారు. సైబర్ నేరగాళ్ల వలలో విద్యావంతులే అధికంగా మోసపోతుండడం బాధాకరమని పేర్కొన్నారు. మల్టీలెవల్ మార్కెటింగ్, ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్, ఇతర ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా జరుగుతున్నట్లు తెలిపారు. ఏ పోలీసు అధికారి నేరుగా వాట్సాప్ వీడియోకాల్స్ చేయరని, డిజిటల్ అరెస్టులు అని చేసేకాల్స్



వస్తే సంబంధిత పోలీస్‌స్టేషన్‌లో వెంటనే సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రజల బలహీనతలే సైబర్ నేరగాళ్ల బలంగా మారిందన్నారు. మారుతున్న టెక్నాలజీ, అందుబాటులోకి వచ్చిన ఏఐ టెక్నాలజీతో మోసగాళ్లు చెలరేగిపోతున్నారని, అప్రమత్తంగా ఉంటేనే నష్టం జరగదన్నారు. సైబర్ నేరగాళ్ల చేతిలో నష్టపోతే తక్షణం 1930లో ఫిర్యాదు చేయాలని సూచించారు.. యువత జలసాలకు అలవాటు పడి డ్రగ్స్, గంజాయి బారిన పడకుండా తల్లిదండ్రులు చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎవరైనా గంజాయి అమ్మకాలు చేస్తున్నట్లు గమనిస్తే తమకు సమాచారం అందించాలని కోరారు. ఒకసారి గంజాయి డ్రగ్స్ కి అలవాటు పడితే బంధుమిత్రుల ద్వారా అప్పులు చేస్తూ చివరికి లోన్ ఆప్స్ ద్వారా అప్పులు చేసి, బెట్టింగ్ యాప్స్ లో డబ్బులు పెట్టుబడి పెట్టి డబ్బులు రాక చివరికి చేసిన అప్పులు చెల్లింపు చేయలేక లోన్ అప్ నిర్వాహకులు పెట్టే టార్చర్ భరించలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారని తమ పిల్లలు ఏం చేస్తున్నారో ఎప్పటికప్పుడు తల్లిదండ్రులు గమనిస్తూ ఉండాలని సూచించారు. మైనర్లకి వాహనాలు నడపడానికి ఇవ్వొద్దని ఎవరైనా తల్లిదండ్రుల ఇస్తే వాహనాలు సీజ్ చేసి తల్లిదండ్రులపై చట్టరీత్యా కేసులు నమోదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడుకి ఘన సన్మానం

జమ్మికుంట జూలై 13 (వాయిస్ టుడే): సర్దార్ సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు గండి రంజిత్ కుమార్ గౌడ్ ఎంపిక కావడం పట్ల జమ్మికుంట పట్టణంలోని చాణిక్య మరియు విస్డం జూనియర్ కళాశాలల యజమాన్యం శాల్వ, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విద్యాసంస్థల యజమాని దెబ్బట రవీందర్ మాట్లాడుతూ గీత కార్మికుల సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందించడంలో పాటు గత 20 సంవత్సరాలుగా పాత్రికేయ వృత్తిలో రాణిస్తూ ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అధికారులు స్పందించి సత్వర చర్యలు అందించేలా కృషి చేస్తున్న గండి రంజిత్ కుమార్ గౌడ్ సేవలు అభినందనీయమని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో విస్డం కళాశాల ప్రిన్సిపల్ విజేందర్ రెడ్డి తో పాటు ప్రభాకర్, మల్లారెడ్డి, రవీందర్, శ్రీనివాస్, సదానందం, సంపత్ తదితరులు పాల్గొన్నారు




## ఆల్ఫోర్స్ పాఠశాలలో ఉచిత హెల్త్ చెకప్ క్యాంప్

హుజూరాబాద్ జూలై 13 (వాయిస్ టుడే): పట్టణంలోని ఆల్ఫోర్స్ జీనియస్ పాఠశాలలో ఆదివారం రోజున ఉచిత హెల్త్ చెకప్ ని విజేత చిల్డ్రన్స్ హాస్పిటల్ మరియు ఆదిత్య ఐ కేర్ వారి సహకారంతో నిర్వహించామనీ ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలకి పిల్లల వైద్య నిపుణుడైన గాదంగంధం రవివర్మ పిల్లలను పరీక్షించి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా సమస్యల ఆధారంగా పిల్లలకు ఉచిత మందులు అందించారు.




అలాగే కంటి పరీక్షలు, రక్త నమూనాలు సేకరించి బ్లడ్ గ్రూప్ తెలియజేశారు. ఈ సందర్భంగా పిల్లల వైద్య నిపుణులు మాట్లాడుతూ విద్యార్థులు బలమైన ఆహారం తీసుకోవాలని, పిల్లలకు సెల్ ఫోన్ ని దూరంగా ఉంచాలని, అలాగే చిన్న సమస్యలకు సైతం సొంత వైద్యం చేయకుండా, డాక్టర్ ని, సంప్రదించాలని తెలియజేశారు. తదనంతరం ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలు సరైన ఆహారం తీసుకుంటే ఎదుగుదల బాగుంటుంది అని, ఎలాంటి ఆరోగ్య సమస్యలు ఉండవని, అలాంటప్పుడే విద్యార్థుల హాజరు శాతం కూడా ఎక్కువ నమోదు అయ్యే అవకాశం ఉందని, అప్పుడే చక్కగా నేర్చుకుంటారని తెలియజేశారు. తదనంతరం ఇంతటి గొప్ప కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ రవివర్మ, అలాగే హాస్పిటల్ యాజమాన్యాన్ని శాల్వాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో విజేత హాస్పిటల్స్ నిర్వాహకుడు దేవేందర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది మరియు ఆదిత్య ఐ కేర్ సిబ్బంది అనిల్ కుమార్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.




## ఐఐటి పట్టా పొందిన సాయి సంతోష్

కోదాడ /నడిగూడెం: జూలై 13(వాయిస్ టుడే ప్రతినిధి.) సూర్యాపేట జిల్లా, నడిగూడెం గ్రామానికి చెందిన బుస్సా సాయి సంతోష్ ఐఐటి గౌహతిలో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ లో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసి ఆదివారం పట్టా పొందారు. స్థానిక శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ నిర్వాహకులు బుస్సా మహేష్, సులోచనల కుమారుడు సాయి సంతోష్ ప్రాథమిక విద్యాభ్యాసం ఇదే పాఠశాలలో పూర్తిచేసి 10 ఇంటర్, శ్రీ చైతన్య విద్యాసంస్థల్లో పూర్తి చేశారు. ఐఐటి గౌహతిలో కంప్యూటర్ సైన్స్ లో సీటు సాధించి గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకొని కాన్వకేషన్ లో పట్టా పొందారు. సాయి సంతోష్ ను ప్రోగ్రెసివ్ జర్నలిస్ట్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఏనుగుల వీరాంజనేయులు ,కుటుంబ సభ్యులు స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలు అందుకోవాలని ఆకాంక్షించారు.



## ముఖ్యమంత్రితో మాట్లాడడానికి అవకాశం కల్పించాలి
## తగుళ్ళ జనార్దన్ యాదవ్

సూర్యాపేట, జూలై 13(వాయిస్ టుడే ప్రతినిధి) ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ లు మరియు 2009-10 విద్యాహక్కు చట్టం గురించి ముఖ్యమంత్రితో మాట్లాడడానికి తిరుమలగిరిలో జరగబోయే సభకు ముందు విద్యార్థి సంఘాల నాయకులకు అవకాశం కల్పించాలని, సూర్యాపేట జిల్లా కేంద్రం 60 ఫీట్ల రోడ్లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో తగుళ్ళ జనార్దన్ యాదవ్ జన సేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు మాట్లాడారు. గత 4 సంవత్సరాల నుండి దాదాపుగా 8 వెల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్ల విడుదల కాక ప్రైవేటు కళాశాల యజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు, సర్టిఫికెట్లు ఇవ్వకపోవడం వల్ల విద్యార్థులు ఉన్నత చదువులు చదవలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 2009లో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేసిన విద్యాహక్కు చట్టాన్ని మన ప్రభుత్వం ఎందుకు రాష్ట్రంలో అమలు చేయడం లేదని రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ యొక్క సమాచారాన్ని ఇంటలిజెన్స్ అధికారులు ముఖ్యమంత్రికి తెలియజేయాలని, మా విద్యార్థి సంఘాల నాయకులతో మాట్లాడించాలని, మా సంఘాల నాయకులను ముందస్తు అరెస్టులు చేయొద్దని కోరుతున్నామన్నారు.



## ఘనంగా వన భోజనాలు

రాయికల్( వాయిస్ టుడే)బీ రాయికల్ పట్టణంలో పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పొచమ్మ బోనాలు, వన భోజన మహోత్సవ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు ఇంటికో బోనం నెత్తిపై పెట్టుకుని డప్పు చప్పుళ్లతో డిజె పాటలతో పోతు రాజుల విన్యాసల మధ్య మార్కండేయ దేవాలయం నుండి ఊరేగింపుగా బయలుదేరి పొచమ్మ తల్లికి బోనాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం వనబోజన కార్యక్రమం వీరాపూర్ రోడ్డులోని మామిడి తోటలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ మోర హన్మండ్లు, యువజన సంఘం అధ్యక్షులు సామల సతీష్, ప్రధాన కార్యదర్శి అడేపు రాజీవ్, కోశాధికారి బొమ్మకంటి నవీన్, ఉపాధ్యక్షులు సింగని సతీష్, ఎలిగేటి సతీష్, కార్యదర్శులు అనుమల్ల చంద్రతేజ గంట్యాల ప్రవీణ్, పద్మశాలి సేవా సంఘం అధ్యక్షులు తాటిపాముల విశ్వనాథం, శ్రీరాముల సత్యనారాయణ, మామిడాల లక్ష్మీనారాయణ, మ్యాకల రమేష్, ఎలిగేటి రాజకిషోర్, అష్టమవాడ పెద్దలు గూడూరి పొట్టయ్య, సామల్ల రాజేశం, సత్యనారాయణ, సిరిపురం రఘు, ఆడేపు నర్సయ్య, సామల్ల గోపాల్, గజెంగి అశోక్, గోపాల్, సంఘ సభ్యులు మహిళా సంఘం, పోపా సంఘం నాయకులు పాల్గొన్నారు.

## అండర్ మేనేజర్ (ఈ2-గ్రేడ్) పోస్ట్‌ల భర్తీ కొరకు అంతర్గత వ్రాత పరీక్ష



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 13: సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న అండర్ మేనేజర్ (ఈ2-గ్రేడ్) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. అండర్ మేనేజర్ (ఈ2-గ్రేడ్) '33" ఖాళీల కు గాను '234' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '217' మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం (ఈ%డ%ఎం) విజిలెన్స్ కే.ప్రసాద రావు జిఎం(పర్సనల్) ఆర్‌సి బెనెడిట్ట్ నికోలస్ పర్యవేక్షించి, పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరీశీలనలో జిఎం (ఈ&ఎం) విజిలెన్స్ కే.ప్రసాదరావు మరియు జిఎం(పర్సనల్) ఆర్‌సి బెనెడిట్ట్ నికోలస్, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, పర్సనల్ మేనేజర్ కే..ప్రకాశ రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, విజిలెన్స్ ఆఫీసర్లు డి.వీరయ్య, ఎండి.గౌసుద్దీన్, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ ఎండి..జాకీర్ హుస్సైన్, సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ చింతా శారద ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.



## ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖ అధికారులు హాజరు కావాలి

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జూలై 14 : జూలై 14 వ తేదీ సోమవారం కలెక్టరేట్ లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

## గన్నవరంలో గబ్బర్ సింగ్‌లి సిఐ శివ ప్రసాద్

కృష్ణా జిల్లా(గన్నవరం) కృష్ణా జిల్లా గన్నవరం సిఐ శివప్రసాద్ ప్రతీ నేరాల విషయం లో వెంటనే స్పందిస్తున్నారని ప్రజల నుండి ప్రశంసలు వస్తున్నాయ్.ఆయన బాధ్యతలు స్వీకరించిన తర్వాత గంజాయి, పేకాట, కోడి పందాలు, అసాంఘిక కార్యకలాపాలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయని వార్తలు వినిపిస్తున్నాయి. ట్రాఫిక్ నియంత్రణ లో కొన్ని అవరోధాలు ఉన్నా వాటిని తొలగించేందుకు సిఐ కృషి చేస్తున్నారని వాదాన...దొంగతనాలు, మహిళల పట్ల దురుసుగా ప్రవర్తన చేసిన,విద్యార్థులను ఇబ్బందులకు గురిచేసిన సిఐ శివ ప్రసాద్ చట్టపరంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సిఐ శివప్రసాద్ గన్నవరం లో భాద్యతలు స్వీకరించిన తర్వాత రాజకీయ గొడవలు లేవని పలువురు ప్రముఖులు తెలిపారు. ఇటీవల రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగిన సంఘటన పై ఆయన వెంటనే స్పందించారు





## అ"పూర్వ" సమ్మేళనం

రాయికల్( వాయిస్ టుడే): ఇరవై ఎనిమిది ఏళ్ల క్రితం..అంతా ఒకే బడిలో..ఒకే తరగతి లో చదువుకున్న విద్యార్థులు ..పెళ్లిళ్లు, ఉద్యోగాలు,కుటుంబ బాధ్యతల్లో ఎవరికి వారు ఇన్నాళ్లు కాలం గడిపారు.ఒక్కసారి ఆనాడు చదువుకున్న బాల్య స్నేహితులందర్నీ కలవాలన్నా ..పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి నాంది పలికింది.రాయికల్ పట్టణం బాలుర పాఠశాలలో 1996 -1997 పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థులందరూ ఆదివారం మండలంలోని మూట పెల్లి గ్రామంలో వేదికగ సమావేశం అయ్యారు.పాఠశాల దశలో చేసిన అల్లరి పనులు,ఉపాధ్యాయులు చెప్పిన పాఠాలు,ఎవరెవరు ఎక్కడ స్థిరపడ్డారన్న విషయాలు,ఇలా ఎన్నో అంశాలు ఇరవై ఎనిమిది సంవత్సరాల తర్వాత కలిసిన పూర్వ విద్యార్థులు ఎంతో సంతోషంగా ఆదివారం ఉదయం నుండి సాయంత్రం వరకు విద్యార్థి దశలో జరిగిన సంఘటనను గుర్తుకు తెచ్చుకున్నారు.ఒకనాటి స్నేహాన్ని... అప్పట్లో జరిగిన మధురానుభూతులను ఒక్కొక్కటిగా స్మరించుకుంటూ... ఆనంద డోలికల్లో మునిగి పోయిన పూర్వ విద్యార్థులు... ఇందుకు ఒక వేదికను ఏర్పాటు చేసుకుని చిన్న నాటి అనుభవాలు, విధ్యా భోదన చేసిన గురువులతో సాగిన సంఘటనలను యాది చేసుకుంటూ... ఆడుతూ పాడుతూ కేరింతలు కొడుతూ సందడిగా గడిపారు.ఈ సమ్మేళనానికి దుబాయ్, ముంబై, హైదరాబాద్ కరీంనగర్, జగిత్యాల, కోరుట్ల, మెట్ పెల్లి, పరిసర ప్రాంతాల నుండి విద్యార్థులు అంతా తరలి వచ్చారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు గుర్రం రత్నాకర్,చౌటుపల్లి మహేష్,మచ్చ శేఖర్,మండ రమేష్,రాచర్ల ఆంజనేయులు, చిలివేరి సురేష్,కడార్ల శ్రీనివాస్,సాంబారు శ్రీనివాస్, దేవరాజాం, పడాల రమేష్,సింగిడి రమేష్, బెజ్జంకి హరికృష్ణ, నరేందర్, జగన్, పోచయ్య, తిరుపతి రెడ్డి, దొంతి మధు, బైరి శ్రీనివాస్,పూరెల్లి శ్రీనివాస్, యాచమనేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.